నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శనివారం 14 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 14, 2023
MEDAK
పేజీలు : 12
PAGES


వంద ఓటర్లకు ఒక ఇన్‌చార్జి నియామకం
పోలింగ్ కేంద్రాలకు ఒక కన్వీనర్
ప్రతి పది గ్రామాలకు ఒక పార్టీ సమన్వయ కర్త
నియోజకవర్గాల వారీగా
క్యాంపెయిన్ ఇన్‌చార్జిల నియామకం
ప్రచారం, కార్యకర్తల పనితీరుపై పర్యవేక్షణ
ప్రచారంలో అభ్యర్థుల దూకుడు
సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు
ఆదేశాలతో ప్రణాళికలు
గెలుపే లక్ష్యంగా కసరత్తు
అభ్యర్థులు దొరక్క తలపట్టుకుంటున్న
ప్రతిపక్షాలు

నిపుణ IVలో..



# బీఆర్ఎస్ సన్నద్ధం

## ఎన్నికలకు పూర్తి స్థాయి ప్రణాళికలతో సిద్ధం

**ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ జోరు పెంచింది.** ఎన్నికల ప్రకటనకు ముందే సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి ప్రతిపక్షాలకు షాకిచ్చారు. సంగారెడ్డి జిల్లాలో పార్టీ తరఫున సిట్టింగులకే మళ్లీ అవకాశం ఇవ్వగా, సంగారెడ్డి నుంచి మాజీ ఎమ్మెల్యే, హెచ్‌డీసీ చైర్మన్ చింతాప్రభాకర్ బరిలో దిగనున్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సూచనల మేరకు అభ్యర్థులంతా ఎన్నికలపై కసరత్తులు చేస్తున్నారు. భారీ మెజార్టీయే లక్ష్యంగా పార్టీ అధిష్టానం పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రత్యేకంగా ఇన్‌చార్జిలను నియమించడంతో పాటు నియోజకవర్గంలోని ముఖ్యనాయకులతో ఎన్నికల పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసింది. ఒక గ్రామంలో ప్రతి వంద మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జి, ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక కన్వీనర్‌ను నియమించింది. ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో పది మంది కార్యకర్తలకు ఎన్నికల బాధ్యతలు అప్పగించనున్నది. ప్రచార నిర్వహణతో పాటు కార్యకర్తల పనితీరును పర్యవేక్షించేందుకు క్యాంపెయిన్ ఇన్‌చార్జిలను ప్రకటించింది.

- సంగారెడ్డి (నమస్తే తెలంగాణ), అక్టోబర్ 13

**మెదక్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతున్నదని,** కాంగ్రెస్ నుంచి పార్టీలో చేరుతున్నారని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి, మెదక్ పట్టణ 5వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల ఆంజనేయులు, మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కృషితో మెదక్ జిల్లాలో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, మెడికల్ కళాశాల, తదితర అభివృద్ధి పనులతో దినదినాభివృద్ధి చెందుతున్నదన్నారు. -మెదక్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ)/ పాపన్నపేట

# మెతుకు సీమలో కారు జోరు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్ రావు, చిత్రంలో బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

నిపుణ IVలో..

- మెదక్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నది
- ఘనపూర్ ఆనకట్ట కింద రెండు పంటలు పండుతున్నాయి
- సీఎం కేసీఆర్ హయాంలో 24గంటలు నిరంతర విద్యుత్
- జిల్లాకు నూతన కలెక్టరేట్, ఎస్పీ కారాలయం, మెడికల్ కాలేజీ మంజూరు
- పద్మాదేవేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయం
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి మామిండ్ల ఆంజనేయులు
- బీఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి

## ఎన్నికలు సజావుగా చేపట్టాలి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి శరత్

- నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- నిబంధనల మేరకు నడుచుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి శరత్‌కుమార్
- రిటర్నింగ్ అధికారి, అంబేద్కర్ మైదానం, స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

8



## గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు

- సందేహాల నివృత్తికి 1950 హెల్ప్ లైన్
- 24/7 అందుబాటులో ఉంటుంది
- సరైన ఆధారాలు లేకుంటే నగదు సీజ్
- నిరంతరం ప్రత్యేక బృందాల పర్యవేక్షణ
- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

నిపుణ IVలో..

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- కోడ్‌ను ప్రతి ఒక్కరూ పాటించాలి
- ఎస్పీ రోహిణి ప్రియదర్శిని
- అల్లాదుర్గం మండలంలో పోలింగ్ కేంద్రాలు, టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లి చెక్‌పోస్టు తనిఖీ

7



టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లిలో తనిఖీ చేస్తున్న ఎస్పీ

## సంగారెడ్డి ఎస్పీగా చెన్నూరి రూపేశ్



నూతన ఎస్పీగా చెన్నూరి రూపేశ్ శుక్రవారం సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 2017 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన రూపేశ్ ఇప్పటి వరకు హైదరాబాద్‌లో డీసీపీగా విధులు నిర్వహించారు. బదిలీపై వెళ్లిన ఎస్పీ రమణకుమార్ స్థానంలో ఆయనను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

3